# LOKSATTA PARTY

## Kukatpally Constituency Office

32/27, 3rd Floor, Sardar Patel Nagar, JNTU, Kukatpally, Hyderabad – 500085.

**Telephone**: 040-40150139 **E-mail**: loksatta.kukatpally@gmail.com


**పత్రికా ప్రకటన**

**(19-04-2014)**

మీడియా మిత్రులకు,

ఫతేన□ర్ డివిజన్ లోని, జిక్కలవాడ , అంభేద్కర్ నగర్ నంధు లోక్ సత్తా పార్టీ కూకట్ పల్లి శాశన సభ అభ్యర్ధి శ్రీ కటారి శ్రీనివాస రావు ఆధ్వర్యం లో పాదయాత్ర చేపట్టారు. డివిజన్ లోని భస్తీలలో గడప గడపకు వెళ్ళి ప్రజలను కలిసిన కటారికి పెద్ద సంఖ్య లో స్ధానికులు  స్వాగతం పలికారు. తమ ప్రాంతం లో నీటి సమస్య తీరడానికి లోక్ సత్తా ఎంతో కృషి చేసిందని, గత 30 సం|| ల నుండి పక్కనే ఉన్న నాలా పై బ్రిడ్జి నిర్మాణానికి ఏ ఒక్క పార్టీ పూనుకోలేదని  కాని డా|| జయప్రకాష్ నారాయణ్ గారు ఎన్నో సార్లు తమ బస్తీలలో పర్యటించి , బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసారని అందరు అభినందించారు . కటారి మాట్లాడుతూ ఇంకా కొన్ని పనులు పూర్తి కావలసినవి ఉన్నావని, మళ్ళి లోక్ సత్తాను గెలిపిస్తే మిగితా పనులు కూడ ఎటువంటి రాజకీయ అవినీతి లేకుండా పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. మరి కొందరు మహిళ్ళ లు తమ ప్రాంతం లోని కళ్ళు కాంపౌండ్లను మూయించ్చాలని , అలాగే రసాయన కంపేనీల వల్ల తమ ప్రాంతంలో చాల ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ సత్తా పార్టీ గత 17 సం|| రాలుగా మద్యం నియంత్రణ పై రాజీలేని పోరాటం చేస్తుందని కటారి వివరించారు. లోక్ సత్తాను ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజా రాం, నరసింహులు , సలీం, షకీల్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

Chary.

For లోక్‌సత్తా పార్టీ.